క్లుప్తంగా

విప్‌ను కలిసిన నాయకులు



జనగామ: జిల్లాకు వచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్, మార్కెట్ చైర్మన్లు వేముల సత్యనారాయణరెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నర్సింగరావు, కంచె రాములు, చిర్రసత్యనారాయణరెడ్డి, కొత్తకరుణాకర్‌రెడ్డి, అర్జుల సుధాకర్‌రెడ్డి, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ చందర్ తదితరులు ఉన్నారు.

ఫొటో బహూకరణ



జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజాపాలన వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ యూత్ పట్టణ అధ్యక్షుడు పోచంపల్లి నాగరాజు ఆధ్వర్యంలో విప్ ముఖ్యమంత్రితో కలిసి ఉన్న ఫొటోను బహూకరించారు. యూత్ నాయకులు కంటెం కర్ణాకర్, నరేశ్, మచ్చ సందీప్ కుమార్, అజయ్, భాస్కర్, అందె సంజయ్ ఉన్నారు.

పాత పద్ధతిలోనే రిజిస్ట్రేషన్లు చేయాలి



జనగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పాత పద్ధతిలో నాలా కన్వెన్షన్-పార్ట్ ఆఫ్ ది ప్లాట్స్‌కు యథావిధిగా రిజిస్ట్రేషన్ చేసే విధంగా సహకారం అందించాలని కోరుతూ రియల్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మందాటి శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి తొట్టె కృష్ణ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్‌కు వినతి పత్రం అందజేశారు. డీసీసీ కార్యాలయంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డితో కలిసి రియల్టర్లు విప్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సబ్ రిజిస్ట్రార్ పార్ట్ ఆఫ్‌ది, నాలా కన్వర్షన్ అయిన ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

సమరయోధులను స్మరించుకోవాలి



స్టేషన్‌ఘన్‌పూర్/నర్మెట/చిల్పూరు: నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సమరయోధులను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు పాటుపడాలని బీజేపీ నాయకులు అన్నారు. పార్టీ ఆధ్వర్యంలో పలు మండలాల్లో తెలంగాణ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఆవిష్కరించి వారు మాట్లాడారు. కాంగ్రెస్ పాలకులు ప్రజాపాలన దినోత్సవాలు చేయడం సరికాదని, చేతనైతే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమించాలి

జఫర్‌గఢ్: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ మండల కార్యదర్శి జువారి రమేశ్ పిలుపునిచ్చారు. పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని తమ్మడపల్లి (జి)తో పాటు పలు గ్రామాల్లో సాయుధ పోరులో అమరులైన వీరుల స్తూపాల వద్ద నాయకులు, కార్యకర్తలు మంగళవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు ఎండీ యాకుబ్‌పాషా, పెండ్యాల సమ్మయ్య, సీనియర్ నాయకులు కూరపాటి చంద్రమౌళి, మంద బుచ్చయ్య, ఎండీ జాఫర్, అన్నెపు అజయ్, వెంకటయ్య, యాకయ్య పాల్గొన్నారు.

పాఠశాలల వివరాలను నమోదు చేయాలి

స్టేషన్‌ఘన్‌పూర్: అన్ని రకాల యాజమాన్య పాఠశాలల వివరాలను యూడైస్‌ప్లస్ వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని విద్యాశాఖ మండల నోడల్ అధికారి కొమురయ్య అన్నారు. మండలంలోని వివిధ పాఠశాలల హెచ్‌ఎంలకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం యూడైస్ ప్లస్ వెబ్‌సైట్‌పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రతీ ప్రధానోపాధ్యాయుడు ఈనెల 19లోపు పూర్తి వివరాలు కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు అందించాలన్నారు. రిసోర్స్ పర్సన్ కరుణాకర్, హెచ్‌ఎంలు కుసుమ రమేష్, ఎం.సంపత్, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



లింగాలఘణపురం: తహసీల్దార్ కార్యాలయంలో.. తహసీల్దార్ వినయలత



జనగామ రూరల్: ఏబీవీ డిగ్రీ కళాశాలలో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నర్సయ్య తదితరులు



జనగామ రూరల్: ఏబీవీ హైస్కూల్‌లో మాట్లాడుతున్న కరస్పాండెంట్ హరిశ్చంద్ర గుప్త

వేడుకగా ప్రజాపాలన దినోత్సవం

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా మంగళవారం ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలను ఎగురవేసి వందనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, పంచాయతీ సిబ్బంది, నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



జనగామ: జెండాకు వందనం చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండా ఎగురవేస్తున్న ఆర్డీఓ డీఎస్ వెంకన్న



స్టేషన్‌ఘన్‌పూర్: వందనం చేస్తున్న డీఎల్‌పీఓ వెంకట్‌రెడ్డి



తరిగొప్పుల: తహసీల్దార్ కార్యాలయం వద్ద..



చిల్పూరు: తహసీల్దార్ కార్యాలయం ఎదుట..



రఘునాథపల్లిలో.. ఎంపీడీఓ శ్రీనివాసులు



నర్మెట: తహసీల్‌లో..



పాలకుర్తి: ఈరవెన్నులో..



పాలకుర్తి: పోలీస్‌స్టేషన్‌లో.. సీఐ మహేందర్‌రెడ్డి



కొడకండ్ల: కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..



బచ్చన్నపేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద .. జిల్లా వ్యవసాయ అధికారి రామారావు



దేవరుప్పులలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద..



జఫర్‌గఢ్: జెండా ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శంకరయ్య

కాలుష్య నివారణకు మొక్కలు నాటాలి



స్టేషన్‌ఘన్‌పూర్: మొక్క నాటుతున్న ఆర్డీఓ డీఎస్ వెంకన్న తదితరులు



జనగామ: ప్రతిజ్ఞ చేస్తున్న ప్రజలు, విద్యార్థులు

స్టేషన్‌ఘన్‌పూర్: వాతావరణ కాలుష్య నివారణకు మొక్కలు నాటడమే ఏకైక మార్గమని స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీఓ డీఎస్ వెంకన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు చేపట్టనున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మొక్కలునాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీఓ లాంఛనంగా మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతయని అని అన్నారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయశ్రీ, ఈజీఎస్ ఏపీఓ ప్రేమయ్య, హెచ్‌ఎం సంపత్, కార్యదర్శి చుక్క లింగయ్య, ఎస్‌ఎంసీ చైర్మన్ తాటికొండ సుమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

20వ వార్డులో స్వచ్ఛతా హీ సేవా ప్రతిజ్ఞ

జనగామ: పట్టణంలోని 20వ వార్డు ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం, మున్సిపల్ అధికారి మల్లిగారి మధు ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంపై విద్యార్థులు, వార్డు ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. పట్టణ స్వచ్ఛత కోసం ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

పల్లెలను శుభ్రంగా ఉంచుకోవాలి

బచ్చన్నపేట: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీఓ మల్లికార్జున్ అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాల్లో శ్రమదానం నిర్వహించి పిచ్చి మొక్కలను తొలగించారు. అలాగే గ్రామాల్లో ర్యాలీలు తీశారు. పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వచ్ఛత పాటిద్దాం..

రఘునాథపల్లి: కంచనపల్లిలో గ్రామస్తులు స్వచ్ఛత పాటిద్దామంటూ ప్రతిజ్ఞ చేశారు. స్వచ్ఛతా హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా మంగళవారం ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి గొరిగె సంపత్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు లోనె సోమాజి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి

కొడకండ్ల: మానవాళి మనుగడకు దోహదపడే మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవడంతో పాటు నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీఓ ఇందిర కోరారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాకాల యూపీఎస్ పాఠశాలలో ఆమె మొక్కలు నాటారు. పంచాయతీ కార్యదర్శి కోట బయ్యన్న, హెచ్‌ఎం అందె సుధాకర్, ఎఫ్ఎ సాలయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



పాలకుర్తి టౌన్: సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్



బచ్చన్నపేట: సబ్సిడీ పత్రాలను అందజేస్తున్న మాజీ ఎంపీటీసీ మసూద్

పాలకుర్తి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని రేషన్‌షాపు వద్ద అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.500గ్యాస్ సిలిండర్ సబ్సిడీ పత్రాలను అందజేశారు.

రేషన్ బియ్యం అమ్మితే చర్యలు..

ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం లబ్ధిదారులు అమ్మినా, ఇతరులు కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో రేషన్ షాపును తనిఖీ చేసి బియ్యం బస్తాల నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో ఆర్ఐ రాకేష్,రేషన్ డీలర్ కమ్మగాని రమేష్ పాల్గొన్నారు.

మాట తప్పని ప్రభుత్వం

బచ్చన్నపేట: రాష్ట్ర ప్రభుత్వం మాట తప్పకుండా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని ఆలింపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ మసూద్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సబ్సిడీ పత్రాలను మహిళలకు అందజేసి మాట్లాడారు. పాకాల కర్ణాకర్, రాములు, పాపయ్య, నాగూల్, మీరా, కొమురయ్య, పరమేశ్వర్, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

ఆకతాయిల ఆగడాలతో.. ఆగమాగం



కింద పడేసిన బడిగంట

లింగాలఘణపురం: పాఠశాలకు వరుసగా మూడు రోజులు సెలవులు రావడంతో గ్రామంలోని ఆకతాయిలు పాఠశాల ఆవరణలో అంతా ఆగమాగం చేసిన సంఘటన మండలంలోని కొత్తపల్లి యూపీఎస్‌లో చోటుచేసుకుంది. పాఠశాలకు గేటు వేసి ఉన్నప్పటికి యువకులు అందులోకి వెళ్లి బడి గంటలను విరగగొట్టి, వరండాలో ఉన్న బండలను పగులగొట్టడం, విద్యుత్ పైపును విరగగొట్టడంతో పాటు గోడలపై ఇష్టమొచ్చినట్లు బూతుపురాణాలు రాయడంతో చూసేందుకే ఎంతో అసహ్యంగా కనిపిస్తోంది. మంగళవారం ఉదయం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు అక్కడి పరిస్థితులను చూసి కొందరు యువకులను ప్రశ్నించగా సదరు ఉపాధ్యాయులపై దురుసుగా మాట్లాడినట్లు సమాచారం. ఈ విషయంపై పాఠశాల హెడ్మాస్టర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది.

సన్మానం

దేవరుప్పుల: బీజేపీ ఆధ్వర్యంలో తలపెట్టిన హైదరాబాద్ లిబరేషన్‌డే పురస్కరించుకుని అప్పిరెడ్డిపల్లెకు చెందిన పద్మశ్రీ పురస్కార గ్రహీత, చిందు యక్షగానకళాకారుడు గడ్డం సమ్మయ్యను మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో కమలం నేతలు ఘనంగా సన్మానించారు. సమ్మయ్యను సన్మానించి వారిలో కేంద్రమంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, బంగారు లక్ష్మణ్ ఉన్నారు.

విజయ డెయిరీ జిల్లా అధ్యక్షుడికి..

విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కాసారపు ధర్మారెడ్డి నియమాకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో పలువురు ఘనంగా సన్మానించారు.

పాల ఉత్పత్తి దారుల సంఘం ఎన్నికలు జరగలేదు

జనగామ: జనగామ విజయ డెయిరీ పాల ఉత్పత్తిదారుల సంఘం మండల, జిల్లా అధ్యక్ష ఎన్నికలు జరగలేదని డెయిరీ ఉప సంచాలకుడు సత్యనారాయణ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల, జిల్లా కమిటీలను ఎన్నుకున్నట్లు వచ్చిన వార్తలకు తెలంగాణ పాడిపరిశ్రమ సహకార సమాఖ్య లిమిటెడ్ (విజయ డెయిరీ)కు ఎలాంటి సంబంధం లేదన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

తరిగొప్పుల: మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపూరి కిరణ్‌కుమార్‌గౌడ్ పంపిణీ చేశారు. జనగామ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వేముల సత్యనారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రకాశం ఉన్నారు.

గణనాథుల శోభాయాత్ర

జఫర్‌గఢ్/దేవరుప్పుల: జఫర్‌గఢ్, దేవరుప్పుల మండలాల్లో గణనాథుల శోభయాత్ర అంత్యంత భక్తి శ్రద్ధలతో మంగళవారం నిర్వహించారు. అనంతరం వినాయక విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేశారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం



జనగామ: తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జనగామ: రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీసి, కేవలం రాజకీయ లబ్ధికోసం రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, పురపాలిక బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ గాడిపెల్లి ప్రేమలతారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు జూకంటి లక్ష్మీ శ్రీశైలం, వాంకుడోత్ అనిత, కర్రె శ్రీనివాస్, బాల్దె సిద్ధిలింగం, ఎడవెల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల నిరసన

కొడకండ్ల: సచివాలయం ఎదుట రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించి నిరసన తెలిపారు. మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, నాయకులు సోమ రాములు, వెంకటేశ్వర్‌రావు, ఆసిఫ్, ప్రేమ్‌కుమార్, రాజిరెడ్డి, విజయమ్మ, షన్నా, వెంకటనారాయణ, హరీష్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల మనోభావాలకు విఘాతం కలిగించడం తగదు

దేవరుప్పుల: తెలంగాణ ప్రజల మనోభావాలకు కాంగ్రెస్ ప్రభుత్వం విఘాతం కలిగించడం తగదని బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు బస్వ మల్లేషం అన్నారు. మండలంలోని సీతారాంపురంలో సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం స్థానంలో రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. రాంసింగ్, సోమయ్య, రవి , వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి టౌన్: సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించిన ప్రదేశంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్లా నాగిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. మాచర్ల ఎలయ్య, సమ్మయ్య,నాగేశ్వర్, గూడ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్‌ఘన్‌పూర్: మాట్లాడుతున్న రాజయ్య

సీఎంకు ప్రజల చేతిలో గుణపాఠం తప్పదు: మాజీ ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ ప్రజల మనోభావాలను కించపరిచేలా వ్యవహరిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. సచివాలం ఎదుట తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్న స్థానంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడాన్ని వ్యతిరేకిస్తూ ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే రాజయ్య తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు.

అధికారులను బెదిరిస్తున్న ఎమ్మెల్యే కడియం

స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి తొమ్మిది నెలల కాలంలో నియోజకవర్గంలో చేసిందేమి లేదని, అధికారులను, ప్రజాప్రతినిధులను బెదిరిస్తున్నాడని రాజయ్య ఆరోపించారు. బీఆర్‌ఎస్ కార్యకర్తల కష్టంతో ఎమ్మెల్యేగా గెలిచిన కడియం వ్యక్తిగత స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరారని, అభివృద్ధి అంటూ మాట్లాడే కడియం 9 నెలల్లో ఏమి ఒరగబెట్టారని ఎద్దేవా చేశారు .ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ గుర్తుపై పోటీ చేసి గెలువాలని రాజయ్య సవాల్ చేశారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ మారపాక రవి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, నాయకులు తాటికొండ సురేష్‌కుమార్, ఆకుల కుమార్, కనకం గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



జనగామ రూరల్: విశ్వకర్మ జయంతి వేడుకల్లో రవీందర్, నాయకులు

జనగామ రూరల్: శ్రీవిరాట్ విశ్వకర్మ జయంతిని కలెక్టరేట్‌లోని బీసీ వెల్ఫేర్ కార్యాలయంలో మంగళవారం బీసీ సంక్షేమాధికారి రవీందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో పెట్లోజు సోమేశ్వరాచారి, సోమనర్సింహాచారి, సంపత్‌చారి, రాజు, అనంతోజు బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో సమస్యలు పరిష్కరించుకోవాలి

చిల్పూరు: విశ్వకర్మలు ఐకమత్యంగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకోవాలని విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షుడు సంగోజు రవీంద్రచారి అన్నారు. మండలంలోని వెంటేశ్వరపల్లి గ్రామంలో మంగళవారం విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని జైవిశ్వకర్మ జెండాను ఆవిష్కరించారు. వీరనారాయణ, బ్రహ్మాచారి, కేశోజు నిరంజన్, కనుకచారి, వీరనారాయణ, ఆకోజు వెంకటేశ్వర్లు, ముమ్మాడి చారి, జగదీశ్వరాచారి పాల్గొన్నారు.

గ్రామాల్లో..

బచ్చన్నపేట/నర్మెట: బచ్చన్నపేట, నర్మెట మండల కేంద్రాల్లో విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వర్ణకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఆయా కార్యక్రమాల్లో ఉప్పలోజు బ్రహ్మాచారి, శ్రీనివాస్, నర్సింహ్మాచారి, ధర్మచారి, కృష్ణ, భాస్కరాచారి, శ్రవణ్‌కుమార్, సాయినాథ్, వలబోజు శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, ఉపేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పంచగుళ్లలో..

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని పంచగుళ్లలో విశ్వ బ్రాహ్మణ సంఘంలో ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేపట్టారు. అర్చలు గంగు రఘుశర్మ, విశ్వ బ్రహ్మణ సంఘం మండల అధ్యక్షుడు అబ్బోజు యాకస్వామి, మండల కార్యదర్శి రాజేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల: మండల కేంద్రంలోని కామారెడ్డిగూడెంలో విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. సోమయ్యచారి, మహేంద్రచారి, నర్సింహాచారి, మురళి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

20న వేలం

బచ్చన్నపేట: మండలంలోని మన్‌సాన్‌పల్లి, సాల్వాపూర్ గ్రామాలలో ఫారెస్టు భూమిలోని సీతాఫలాల విక్రయానికి వేలం పాటలను నిర్వహించనున్నటు ఎఫ్ఆర్ఓ కొండల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ వేలం పాటలను ఈ నెల 20వ తేదీన మన్‌సాన్‌పల్లి జీపీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు చెప్పారు. వేలం పాట కాలపరిమితి రెండు నెలలు మాత్రమే ఉంటుందని, వేలంలో రూ. 5 వేలు చెల్లించి పాల్గొనాలని సూచించారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి తీవ్ర గాయాలు

లింగాలఘణపురం: మండలంలోని నెల్లుట్ల-జనగామ రోడ్డులో మంగళవారం గుర్తు తెలియని వాహనం ఢీకొని ఆరో తరగతి చదువుతున్న మోతె భరత్ తీవ్రంగా గాయపడ్డాడు. పాఠశాలకు వెళ్లని భరత్ సైకిల్‌పై స్నేహితుడి ఇంటికి వెళ్లి వస్తుండగా అంబేడ్కర్ విగ్రహానికి ఎదురుగా సూర్యాపేట నుంచి జనగామకు వెళ్తున్న కారు వెనుక నుంచి ఢీకొనడంతో తలకు, కాలుకు, చేతికి గాయాలయ్యాయి. సైకిల్‌ను ఢీకొట్టిన కారు డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోవడంతో అతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. తలకు బలమైన గాయాలై అపస్మారక స్థితిలో ఉన్న భరత్‌ను జనగామలో ప్రాథమిక చికిత్స నిర్వహించి హైదరాబాద్ తరలించారు.

ఎన్పీడీసీఎల్ డీఈని కలిసిన రైస్ మిల్లర్లు

స్టేషన్‌ఘన్‌పూర్/చిల్పూరు: ఎన్పీడీసీఎల్ స్టేషన్‌ఘన్‌పూర్ డీఈగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన గడ్డం గణేష్‌ను రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా బాధ్యులు ఎడవెల్లి మాధవరెడ్డి, దొడ్డ ఈశ్వరయ్య మంగళవారం స్థానిక డీఈ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఈకి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇండ్రస్టియల్ విద్యుత్ సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలలని వారు కోరారు.

మోదీ పుట్టిన రోజు వేడుకలు

జఫర్‌గఢ్: ప్రధాని నరేంద్రమోదీ పుట్టిన రోజు వేడుకలను బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

బ్యాగుల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా స్థానిక లయన్స్‌క్లబ్ జోన్ మాజీ చైర్మన్ ఆమంచ మధుసూదన్ ఆధ్వర్యంలో మండలంలోని శివునిపల్లిలో విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్‌ను పంపిణీ చేశారు.

వేలం ఆదాయం రూ.1.91 లక్షలు

చిల్పూరు: చిన్నపెండ్యాల బీసీ కాలనీలో వివేక్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద మంగళవారం రాత్రి వేలం పాట నిర్వహించారు. వేలంలో లుగేటి సరోజన-రవీందర్ రెడ్డి లడ్డూను రూ. 56,016కు, హుండీని రామగుండం రమ-శ్రీనివాస్ రూ. 1,00,016కు, పూలమాల మాచర్ల వెంకటేశ్వర్లు రూ. 22,016, సేవుల మాల తాళ్లపల్లి రేణుక-రమేశ్ రూ. 10,016, దోతి కండువాను నాగవల్లి రాధికరాజులు రూ. 3,016కు దక్కించుకున్నారు. వేలం ద్వారా రూ. 1,91,080 ఆదాయం వచ్చినట్లు నిర్వాహకులు తాళ్లపల్లి క్రాంతి తెలిపారు.

'కాంగ్రెస్ ఆగడాలను నిలువరిస్తాం'

దేవరుప్పుల: ప్రజాపాలన పేరిట మితిమీరుతున్న కాంగ్రెస్ ఆగడాలను ప్రజా క్షేత్రంలో నిలువరిస్తామని బీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బస్వ మల్లేషం అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, గొడుగు మల్లిఖార్జున్, కొల్లూరి సోమయ్య, వంగ అర్జున్, జోగు సోమనర్సయ్య, ఆలకుంట్ల యాదగిరి,కాడబోయిన యాదగిరి, లాలు, ఆనంద్, తాళ్లపల్లి మహేష్ పాల్గొన్నారు.